క్లుప్తంగా

రేపు తేనెటీగల పెంపకంపై ఉచిత శిక్షణ

పులివెందుల టౌన్ : పట్టణంలోని ఫుడ్‌అండ్ సైన్స్ టెక్నాలజీ కళాశాలలో శనివారం ఉదయం తేనెటీగల పెంపకంపై ఉచిత శిక్షణ నిర్వహిస్తున్నట్లు కళాశాల అసోసియేట్ డీఎస్ ఎం.ఎస్.బేగ్ తెలిపారు. గురువారం ఆయన తెలుపుతూ తేనెటీగలను పొలంలో బాక్స్‌లలో ఎలా పెంచాలి, తేనె ఉత్పత్తి ఎలా చేయాలి తదితర అంశాలపై అనుభవజ్ఞులైన నిపుణులచే ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన పారిశ్రామికవేత్తలు, మహిళా సంఘాలు, నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

కమలాపురం : పట్టణం, 1వ వార్డు సచివాలయం పరిధిలోని కృష్ణానగర్, ఫకీర్ వీధిలో శుక్రవారం మధ్యాహ్నం జరిగే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంకు ఎమ్మెల్యే హాజరు అవుతారని మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల అధికారులు హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

నేడు పొలతలకు..

పెండ్లిమర్రి : పొలతల మల్లేశ్వరస్వామి దేవస్థానం నందు శుక్రవారం రూ.3.64 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, ఈఓ మహేశ్వర్‌రెడ్డిలు గురువారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి హాజరై పనులు ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమానికి భక్తులు, వైఎస్సార్‌సీపీ నాయకులు హాజరుకావాలని వారు కోరారు.

కొనసాగుతున్న సమ్మర్ క్యాంపు



చిత్రలేఖనంలో విద్యార్థులు

పులివెందుల టౌన్ : పట్టణంలోని శాఖ గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపులో భాగంగా గురువారం తెలుగు ఉపాధ్యాయుడు సిద్దయ్య విద్యార్థులకు కథలు చదివించడం, కడప జిల్లా చరిత్ర గురించి చెప్పడం జరిగింది. అలాగే విద్యార్థులు చిత్రలేఖనం వేశారు. అనంతరం విద్యార్థులకు బిస్కెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ కృష్ణకిశోర్‌రెడ్డి, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు చీరెల పంపిణీ



వికలాంగులకు చీరెలను పంపిణీ చేస్తున్న చంద్రమౌళి, కుటుంబ సభ్యులు

పులివెందుల రూరల్ : పట్టణంలోని స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల సంఘ కార్యాలయంలో దేరంగుల వెంకటసుబ్బమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆమె కుమారులు, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా కన్వీనర్ చంద్రమౌళి, రాఘవేంద్రప్రసాద్‌లు గురువారం 40 మంది దివ్యాంగులకు చీరెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం అలవరుచుకోవాలన్నారు. అలాగే మార్కెట్ ఆంజనేయస్వామి గుడిలో భక్తులకు, పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వికలాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథరెడ్డి, కుటుంబ సభ్యులు వెంకటరమణ, వెంకటస్వామి, రామాంజనేయులు, కుళ్లాయప్ప, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.


యువకుడి అదృశ్యం



బాబాఫక్రుద్దీన్ (ఫైల్‌ఫొటో)

వేంపల్లె : స్థానిక పోలీస్ స్టేషన్‌లో గురువారం ఓ యువకుడి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల కథనం మేరకు.. వేంపల్లె పట్టణం ఇ మామ్‌నగర్‌కు చెందిన షేక్‌బాషా కుమారుడు షేక్ బాబాఫక్రుద్దీన్ బీటెక్ పూర్తి చేశాడని.. నెల రోజుల క్రితం ఒక టెలిఫోన్ కంపెనీలో ఉద్యోగం వచ్చిందని తన తండ్రికి చెప్పి వెళ్లాడన్నారు. అయితే ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్న షేక్‌బాషా చేతికొచ్చిన కుమారుడు నెల రోజుల నుంచి కనబడకపోవడంతో ఫిర్యాదు చేశాడని పోలీసులు తెలిపారు.

రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టు తొలగింపు



ప్రొక్లైయిన్‌తో చెట్టును తొలగిస్తున్న దృశ్యం

చెన్నూరు : మండలంలోని రామనపల్లి గ్రామ పరిధిలోని రహదారిలో ఇటీవల గాలికి పడిన చెట్టును ప్రొక్లైన్ సహాయంతో గురువారం పంచాయతీ అధికారులు తొలగించారని రామనపల్లె ఉపసర్పంచ్ పుత్తా వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

–ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి



ప్రజలకు సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

వీరపునాయునిపల్లె : అర్హులైన వారందరికీ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన వీరపునాయునిపల్లె మండలంలోని యు.రాజుపాలెం సచివాలయ పరిధిలోని తాటిమాకులపల్లె, కదిరేపల్లె, యు.రాజుపాలెం గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి ఏవైనా సమస్యలు ఉంటే తెలపాలన్నారు. పక్కా గృహాలు, పింఛన్‌లు, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ప్రజల నుంచి అందిన సమస్యలను పరిష్కరించడంలో ఎటువంటి అలసత్వం వహించవద్దని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో యువ నాయకుడు నరేన్ రామాంజుల్‌రెడ్డి, రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీర ప్రతాప్‌రెడ్డి, సివిల్‌సప్లై డైరెక్టర్ గోపాల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, ఎంపీడీఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధి ఏపీఓ వెంకటసుబ్బయ్య, అధికారులు, స్థానిక నాయకులు వెంకటరామిరెడ్డి, సుబ్బారెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, నాగిరెడ్డి, మస్తాన్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

20 కుటుంబాలు వైసీపీలో చేరిక

మండలంలోని తాటామాకులపల్లె గ్రామంలో వైసీపీ నాయకుడు వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి సమక్షంలో 20 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాయి. రమణారెడ్డి, శివారెడ్డి, ప్రవీన్‌కుమార్, వెంకటేసు, అనసూయమ్మ, మహేశ్వరి, భువన, ప్రవీన్, గురివిరెడ్డి, జయరామిరెడ్డి, వెంకటరమణారెడ్డి బార్గవ్‌లకు ఎమ్మెల్యే పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ పటిష్టతకు కృషి చేయాలని వారికి సూసించారు. కార్యక్రమంలో యువ నాయకుడు నరేన్ రామాంజుల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రామాలయాలకు భూమిపూజ

చింతకొమ్మదిన్నె : మండలంలోని ఇప్పెంట పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం రామాలయాల నిర్మాణానికి ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, సీకేదిన్నె జడ్పీటీసీ పి.నరేన్ రామాంజులురెడ్డిలు భూమి పూజ చేశారు. ఇప్పెంట సర్పంచ్ కొత్తపల్లి రాజశేఖర్ రెడ్డి ఆహ్వానం మేరకు వీరు హాజరై పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల కో–కన్వీనర్ కళాయాదవ్, మాజీ మండల కన్వీనర్ గుత్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ మల్లికార్జున యాదవ్, ఎంపీటీసీ వెంకటరెడ్డి, నారే నాగరాజు, నాయకులు కువైట్ బాషా, అల్లూరి శివ, నాగ సుబ్బయ్య, సాయికుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి వారధులు వలంటీర్లే



సీకేదిన్నె : రామాలయాల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులు వలంటీర్లే అని కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, సీకేదిన్నె జడ్పీటీసీ పి.నరేన్ రామాంజులురెడ్డిలు అన్నారు. గురువారం మండల కేంద్రమైన ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో వలంటీర్లకు వందనం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్రలుగా ఎంపికైన వలంటీర్లను సన్మానించి ప్రశంస పత్రాలతో పాటు నగదును అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకాలను అర్హులైన ప్రజలకు అందిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా వలంటీర్లు వ్యవహరిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్‌ఆర్‌సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత మనందరిదన్నారు. కార్యక్రమంలో మండల కో–కన్వీనర్ కళాయాదవ్, మాజీ మండల కన్వీనర్ గుత్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మండల ఉపాధ్యక్షుడు గజ్జల సుధాకర్ రెడ్డి, ఏపీ ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణయ్య, సీకేదిన్నె సహకార సంఘం అధ్యక్షుడు శ్రీరామిరెడ్డి, ఎంపీడీఓ రవికుమార్‌రెడ్డి, తహసీల్దార్ గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌బీకేలలో రసాయన ఎరువులు

వేంపల్లె : మండల పరిధిలోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో రసాయన ఎరువులు అందుబాటులో ఉన్నాయని.. అవసరమైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి రాజేంద్రప్రసాద్ తెలిపారు. గురువారం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 2023 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి వేరుశనగ, జీలుగ, అరటితో పాటు వివిధ రకాల పంటలకు ఎక్కువగా వాడే యూరియా, పాస్పేట్, తెల్ల పొటాష్ తదితర రసాయన ఎరువులు ఆర్‌బీకేలలో సిద్ధంగా ఉన్నాయన్నారు. అలాగే విత్తనాలు కావాల్సిన రైతులు ముందుగా ఆర్‌బీకేలలో నమోదు చేసుకుంటే త్వరగా అందిస్తామన్నారు.

కంప్యూటర్ గురించి అవగాహన

సింహాద్రిపురం : స్థానిక శాఖ గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపులో భాగంగా గురువారం రీసోర్స్ పర్సన్ నరహరి విద్యార్థులకు కంప్యూటర్ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన కంప్యూటర్‌వల్ల కలిగే ప్రయోజనాలు, నష్టాల గురించి వివరించారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ శేఖర్, పాఠకులు పాల్గొన్నారు.

కిలో మటన్‌ను రూ.650కి విక్రయించాలి



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి

పులివెందుల రూరల్ : పట్టణంలోని ప్రజలకు మాంసపు దుకాణ యజమానులు కిలో మటన్ మాంసాన్ని రూ.650కి విక్రయించాలని, అధిక రేట్లకు విక్రయిస్తే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి దుకాణ యజమానులను ఆదేశించారు. గురువారం ఆయన స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో పట్టణంలోని మాంసపు దుకాణదారులతో సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో కిలో మటన్ మాంసాన్ని రూ.600లనుంచి రూ.650కి మాత్రమే విక్రయిస్తున్నారని.. పట్టణంలో అధిక రేట్లకు ఎందుకు విక్రయిస్తున్నారని వారిని ప్రశ్నించారు. అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికైనా దుకాణదారులు కిలో మటన్ మాంసాన్ని ప్రజలకు రూ.650కి విక్రయించాలన్నారు. పట్టణంలోని ప్లాస్టిక్‌ను నిషేదం చేశామని.. దుకాణదారులు ప్లాస్టిక్ కవర్లను వాడరాదన్నారు.

చికెన్, మటన్ మాంసం కోసం వచ్చే ప్రజలు టిఫిన్ క్యారీ తెచ్చుకున్న వారికి రూ.20ల తక్కువ ధరకే మాంసాన్ని విక్రయించాలన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

జూన్ నెలాఖరులోగా పనులు పూర్తి చేయాలి



స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి, తదితరులు

పులివెందుల : పులివెందుల మోడల్ టౌన్‌లో భాగంగా జరుగుతున్న అభివృద్ధి పనులను జూన్ నెలాఖరులోగా పూర్తిచేయాలని పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్ రెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని సిటీ సెంట్రమ్, మున్సిపల్ ఆఫీస్, నగరవనం, గరండాల్ లేక్, స్కిల్ డెవెలప్‌మెంట్ సెంటర్, ఉలిమెల్ల లేక్, శ్లాటర్ హౌస్, స్పోర్ట్స్ కాంప్లెక్స్, జగనన్న హౌసింగ్ లే అవుట్, న్యూ బయోటెక్ సైన్స్ తదితర అభివృద్ధి పనులను పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులలో జరుగుతున్న పనులను నాణ్యతగా నిర్ణీత సమయంలో పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ పనులను వేగవంతం చేయండి

పులివెందుల రూరల్ : మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో సుమారు రూ.3.20 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న మున్సిపల్ చాంబర్, కౌన్సిల్ హాలు భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మున్సిపల్ భవన నిర్మాణ పనులను పరిశీలించి మాట్లాడారు. నిర్ణీత సమయంలో పనులను నాణ్యతగా పూర్తి చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతులమీదుగా ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, మున్సిపల్ డీఈ సుభాష్ చంద్రబోస్, అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

నేడు చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు రాక

పులివెందుల : పట్టణంలోని భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(ఇసీ గంగిరెడ్డి ఆసుపత్రి)లో శుక్రవారం ఉదయం చెవి, ముక్కు, గొంతు వ్యాధుల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ వి.ప్రతాప్‌రెడ్డి చెవిలో చీము కారుట, చెవి నొప్పి, చెవిలో శబ్దములు, చెవిలో కర్ణబేరికి రంధ్రం, చెవిటి మిషన్లు అమర్చడం, చెవిలో బలపాలు, పూసలు తీయుట, ముక్కు దూలం సరిచేయుట, అలర్జీ, సైనుసైటిస్, ముక్కులో రక్తం కారుటకు, ముక్కులో బలపాలు, పూసలు తీయుట, ముక్కులో గడ్డలకు, ఎండోస్కోపి సైనస్ సర్జరీ, గొంతులో గడ్డలకు శస్త్ర చికిత్స, స్వర పేటికలో లోపాలకు చికిత్స, గొంతులో ఇరుక్కుపోయిన చేప ముల్లులు, నాణేలు తీయుట, గొంతులో ఇన్‌ఫెక్షన్‌కు మాటలు రానివారికి చికిత్స, తలనొప్పి, తల తిరుగుట చికిత్స, తదితర వాటికి వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. అలాగే ఆసుపత్రిలో 24 గంటలు ఎండోస్కోపీ, కోలనోస్కోపీ పరీక్షలతోపాటు గ్యాస్ట్రబుల్ తీవ్రత తెలుసుకోవడం, చిన్నపిల్లలు నాణేలు, పిన్నులు, సూదులు, ముక్కలు మింగితే తీయడం జరుగుతుందని.. ఎసోఫజిల్ వెరిసెస్‌కు ఎండోస్కోనిక్ బాండిన చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 08568 286189, 9963170177 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

విస్తరణ పనులు వేగవంతం చేయాలి

కడప కార్పొరేషన్: కడప నగరంలో అంబేడ్కర్ సర్కిల్– వై జంక్షన్ రోడ్డును 80 అడుగుల మేర త్వరితగతిన విస్తరించాలని కమిషనర్ ప్రవీణ్‌చంద్ ఆదేశించారు. దేవునికడప రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ఆక్రమణలను వెంటనే తొలగించాలన్నారు. కార్యక్రమంలో డీసీపీ సంజీవ్‌కుమార్, ఏసీపీ నాగేంద్ర, టీపీఎస్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

పందులను శాస్త్రీయ పద్ధతిలో పెంచుకోవాలి

కడప నగరానికి దూరంగా పందులను శాస్త్రీయ పద్ధతిలో పెంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఎస్ఎస్ ప్రవీణ్‌చంద్ సూచించారు. గురువారం స్థానిక నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో పందుల పెంపకం దారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పందుల వల్ల ప్రజారోగ్యానికి భంగం కలుగుతోందన్నారు. పలుమార్లు రాతపూర్వకంగా, మౌఖికంగా హెచ్చరించినా పందుల పెంపకం దారుల తీరు మారలేదన్నారు. పందులను నివాస ప్రాంతాలకు దూరంగా తరలించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రతి పందికీ నగరపాలక సంస్థ లైసెన్స్ నంబర్ ఇస్తుందని, ఆ నంబర్ లేని పందులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రతిభా పురస్కారాలకు 31లోగా దరఖాస్తు చేసుకోవాలి



మాట్లాడుతున్న వుట్టి నాగశయనం

ప్రొద్దుటూరు కల్చరల్ : దేవాంగ విద్యార్థుల ప్రతిభా పురస్కారాల దరఖాస్తు గడువును ఈ నెల 31 వరకు పెంచామని దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వుట్టి నాగశయనం పేర్కొన్నారు. దేవాంగ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివి 10వ తరగతిలో 300పైన మార్కులు, స్థానికంగా ఇంటర్ చదివి ప్రతి గ్రూపులో 700 పైన మార్కులు సాధించిన దేవాంగ విద్యార్థులు ఈ ప్రతిభా పురస్కారాలకు అర్హులన్నారు. వీరికి ప్రథమ బహుమతిగా రూ.5వేలు, ద్వితీయ బహుమతిగా రూ.4వేలు, తృతీయ బహుమతిగా రూ.3వేలు, కన్సొలేషన్ బహుమతిగా రూ.2వేలు అందిస్తామన్నారు. అర్హులైన విద్యార్థులకు జూన్ 11వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రతిభా పురస్కారాలను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి హాజరవుతారన్నారు. సమావేశంలో సంఘం గౌరవ సలహాదారుడు సందు శివనారాయణ, ఉపాధ్యక్షుడు వుట్టి లక్ష్మీనారాయణ, డైరెక్టర్లు మచ్చా వెంకట సుబ్బరాయుడు, పోసా వేణుగోపాల్, కాటం వీరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ



ప్రజలకు మజ్జిగ పోస్తున్న సేవా సమితి అధ్యక్షుడు శీలం శ్రీనివాసులు

కమలాపురం : మన ఊరు సేవా సమితి వ్యవస్థాపకుడు శీలం శ్రీనివాసులు గురువారం స్థానిక క్రాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ చేశారు. 11 ఏళ్లుగా చలివేంద్రాలు ఏర్పాటు చేసి వారంలో కనీసం రెండు రోజులైనా మజ్జిగ పంపిణీ చేస్తున్నామన్నారు. అలాగే సేవా సమితి సభ్యులను ప్రజలు ప్రశంసిస్తున్నారు. సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.


భైరవేశ్వరుడికి విశేష పూజలు



పూజలందుకుంటున్న భైరవేశ్వరుడు

కమలాపురం : కడప–తాడిపత్రి ప్రధాన రహదారిలో మండల పరిధిలోని పందిళ్లపల్లె సమీపంలో వెలసిన శ్రీ క్షేత్ర పాలక కాలభైరవేశ్వర స్వామికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం 13వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాగా సమీప ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి చేరుకుని స్వామి వారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం భక్తులకు నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం మహా మంగళ హారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు.

వీఎన్‌పల్లె ఎస్‌ఐగా లక్ష్మినారాయణ



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్‌ఐ లక్ష్మినారాయణ

వీరపునాయునిపల్లె : వీరపునాయునిపల్లె నూతన ఎస్‌ఐగా గురువారం లక్ష్మినారాయణ బాధ్యతలు చేపట్టారు. ఈయన కడప సైబర్ క్రైమ్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ బదిలీపై వీరపునాయునిపల్లెకు వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్‌ఐ రాజారమేష్ ప్రస్తుతం ఎస్పీ ఆఫీస్‌కు బదిలీ అయ్యారు. లక్ష్మినారాయణ విలేకరులతో మాట్లాడుతూ మండలంలో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. గ్రామాల్లో ఎవైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

మట్కా బీటర్ల అరెస్ట్

చెన్నూరు : స్థానిక పార్క్ వీధిలో ముగ్గురు వ్యక్తులు మట్కా రాస్తున్నారన్న సమాచారం మేరకు గురువారం సాయంత్రం వారిపై దాడి చేసి వారిని అదుపులోకి తీసుకుని వారినుంచి రూ.6500 నగదుతోపాటు మట్కా స్లిప్పులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ శ్రీనివాసులురెడ్డి తెలిపారు.

నేత్రదానం

చెన్నూరు : మండలంలోని ముండ్లపల్లె గ్రామానికి చెందిన గోసుల రామసుబ్బారెడ్డి అనారోగ్యంతో గురువారం మృతి చెందడంతో ఆయన భార్య పద్మావతమ్మ, కుటుంబ సభ్యులు పులివెందుల స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్రనిధి అధ్యక్షుడు రాజుకు సమాచారం ఇవ్వడంతో వారు కార్నియాలను సేకరించి హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపించారు. ఈ సందర్భంగా ఏపీ అగ్రోస్ రాష్ట్ర అధ్యక్షుడు చెన్నకృష్ణారెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్రనిధి అధ్యక్షులు రాజులు మాట్లాడుతూ మనిషి మరణానంతరం శరీరంతో పాటు మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేయడం ద్వారా ఇద్దరు అంధులకు చూపు నిస్తాయన్నారు. నేత్రదానం చేయాలనుకునే వారు 9966509374, 7093204537 నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు.

ప్రతి ఒక్కరూ భగవద్గీత పఠించాలి

ప్రొద్దుటూరు కల్చరల్ : ప్రతి ఒక్కరూ భగవద్గీతను పఠించాలని కైవల్యసత్సంగ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కైవల్యతీర్థస్వామి పేర్కొన్నారు. స్థానిక లైటుపాలెం సెంటర్‌లోని ఎంవీఎస్ ధ్యాన కేంద్రంలో గురువారం వేసవి శిక్షణా శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు భగవద్గీత శ్లోకాలపై పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవద్గీత పారాయణం చేయడం ద్వారా మంచి చెడు తెలియడంతో పాటు భక్తి అలవడుతుందన్నారు. శ్లోకాల పఠన పోటీలో కిడ్స్ విభాగంలో ప్రథమ బహుమతి అభిరామ్, ద్వితీయ బహుమతి కృషిత, జూనియర్స్ విభాగంలో ప్రథమ బహుమతి అర్పిత, ద్వితీయ బహుమతి ఉమేష్‌చంద్ర గెలుపొందారు. వీరికి కై వల్య సత్సంగ్ భవన యజమాని మాలెపాటి సునీల్ బహుమతులు అందజేశారు.

గడప గడపలో సంక్షేమ కాంతులు

–ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి



ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి కృతజ్ఞత తెలుపుతున్న పథకాల లబ్ధిదారు మహిళ

పెద్దముడియం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో గడప గడపలో సంక్షేమ కాంతులు వెల్లివిరిశాయని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మండలంలోని పాలూరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇంకా ఏమైనా సమస్యలుంటే తెలియజేయాలని వెంటనే పరిష్కరించేదానికి ప్రయత్నిస్తామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. గడప గడపకూ వెళ్తుంటే మహిళలు ప్రభుత్వానికి కృతజ్ఞత తెలుపుకుంటున్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల హామీలతో ప్రజలను మభ్యపెట్టి ఏ ఒక్కటి నెరవేర్చకుండా మోసగించిన విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలన్నారు. టీడీపీ హయాంలో బడుగు బలహీన వర్గాల వారిని విస్మరించారన్నారు. జగనన్న వారిని అక్కున చేర్చుకుని పెద్దపీట వేశారన్నారు. అనంతరం గ్రామంలో రూ.40 లక్షలతో నూతనంగా నిర్మించిన నూతన సచివాలయంను ప్రారంభించి వలంటీర్లను ఎమ్మెల్యే సత్కరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చవ్వా కృష్ణారెడ్డి, ఉపాధి కౌన్సిల్ సభ్యులు నరసింహులు, ప్రసాద్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, సాంబశివారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, గ్యాస్ శివారెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, మండలస్థాయి అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌పై ఉపాధి కూలీల ఫిర్యాదు



ఏపీఓ మహేశ్వరరెడ్డికి ఫిర్యాదు చేస్తున్న ఉపాధి కూలీలు

జమ్మలమడుగు రూరల్ : ఉపాధిహామీలో పనులు చేయని వారికి ఎక్కువ కూలీ డబ్బులు, పనులు చేసే వారికి తక్కువ కూలీ డబ్బులు ఫీల్డ్ అసిస్టెంట్ వేస్తున్నాడని ఉపాధికూలీలు గురువారం పట్టణంలోని ఉపాధిహామీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. నర్సోజికోట్టాల గ్రామానికి చెందిన దాదాపు 30 మంది ఉపాధి కూలీలు ఏపీఓ మహేశ్వరరెడ్డికి ఫీల్డ్ అసిస్టెంట్ రవీంద్రప్రసాద్‌పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఉపాధిహామీ కూలీలు మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామంలో లేనివారికి జాబ్‌కార్డ్‌లు ఇచ్చి ఉపాధిహామీ పనులు చేయకున్నా చేసినట్లుగా మస్టర్ వేసుకుని వారికి ఎక్కువ కూలీ డబ్బులు పడే విధంగా చేస్తున్నాడని, తాము ప్రతి రోజు ఇచ్చిన కొలతల ప్రకారం పనులు చేసినా తమకు రూ.130 తక్కువ కూలీ వేస్తున్నాడని వారు ఆరోపించారు. ఈ విషయమై ఏపీఓ మహేశ్వరరెడ్డిని వివరణ కోరగా ఫీల్డ్ అసిస్టెంట్ రవీంద్రప్రసాద్‌పై ఉపాధి కూలీలు ఫిర్యాదు చేశారని విచారించి ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

కేతు విశ్వనాథరెడ్డి పేరుతో పురస్కారం ఏర్పాటు చేయాలి

చెన్నూరు : ప్రముఖ సాహితీవేత్త, కేంద్ర అకాడమీ అవార్డు పురస్కార గ్రహీత కేతు విశ్వనాథరెడ్డి పేరుతో ప్రతి ఏటా పురస్కార అవార్డు ఏర్పాటు చేయాలని మొల్ల సాహితీ పీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు గానుగపెంట హనుమంతరావు అన్నారు. గురువారం మండల పరిధిలోని శాటిలైట్ సిటీ వద్ద గల మొల్ల సాహితీ పీఠం కార్యాలయంలో కేతు విశ్వనాథరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032

[illegible]

లాంఛనముగా స్వాధీనత ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ... తేది.09-11-2022 ... శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌తో కలపబడి ... తేది.30-11-2022 ... శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేరు మార్చబడినది). ... 2013 ... కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032. ... యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ... సెక్షన్ 13(12) ... 2002 ... [illegible]

... సెక్షన్ 13(4) ... 8 ... తేది.23-05-2023న లాంఛనముగా స్వాధీనం చేసుకోవడమైనదని ... [illegible]

ఋణగ్రహీతల యొక్క పేరు మరియు చిరునామా : 1) ... **పార్థసారథి, తండ్రి :** ... వయస్సు : 60 సం॥, ... నివాసము : డో.నెం.14/781–ఎ, మారుతి నగర్, కమలాపురం, కడప జిల్లా ... **2)** ... వయస్సు : 51 సం॥, నివాసము : డో.నం.14/781–ఎ, మారుతి నగర్, కమలాపురం, కడప జిల్లా ... **3)** ... వయస్సు : 33 సం॥, నివాసము : డో.నెం.14/766, మారుతి నగర్, కమలాపురం, కడప జిల్లా. **4)** ... వయస్సు : 26 సం॥, నివాసము : డో.నం.14/781–ఎ, మారుతి నగర్, కమలాపురం, కడప జిల్లా ... **5)** ... వయస్సు : 20 సం॥, నివాసము : డో.నెం.14/781–ఎ, మారుతి నగర్, కమలాపురం, కడప జిల్లా ... నెం.1 ... 2,4 మరియు 5 వారు ... నెం.2 ... 4 మరియు 5 ... [illegible]

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము : రూ.52,12,614/– (...), **లోన్ అకౌంట్ నెంబరు : CUDP2TF1803310018. డిమాండ్ నోటీసు తేది : 07-02-2023.**

స్థిరాస్తుల వివరములు

కడప జిల్లా, కమలాపురం ... వార్డు నెం.14, ... డో.నం.14/111, ... ఎ.0.15 సెంట్లు ... ఎ.0.04 సెంట్లు ... 16.29 ... 33 ... 10.065 ... 32 ... 8.49 ... 198.6 ... 1147 ... 1147 ... డో.నం.14/781–ఎ ... **దీనికి హద్దులు : తూర్పు :** ..., **ఉత్తరం :** ... **దక్షిణం :** ... [illegible]

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ... [illegible]

తేది : 24-05-2023, ప్రదేశం : కమలాపురం   సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్